క్లుప్తంగా

కోటకొండలో వనభోజనాలు



నారాయణపేట రూరల్: కార్తీక మాసం ప్రారంభం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో అధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. మండలంలోని కోటకొండలో ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో బుధవారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. సమాజం పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామ శివారులోని జములమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరు కలిసి ఒకేచోట భోజనాలు వండుకుని తిన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆట, పాటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పెందు చందులాల్, కార్యదర్శి బసూదేనారాయణరావు, ఎల్.వెంకటేష్, మహిళలు, పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్



మరికల్: మండలంలోని అప్పంపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరాను అందించే ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచెఏర్పాటు చేయకపోవడంతో మూగజీవలు చాలాసార్లు మృతువాత పడ్డాయి. ట్రాన్స్‌కో అధికారుల ఈ విషయాన్ని పలుమార్లు దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డ్రెయినేజీ నిర్మించాలి



మాగనూర్: మండలంలోని కొత్తపల్లిలోని పలు కాలనీలలో డ్రెయినేజీ వ్యవస్థలేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. డ్రెయినేజీ లేక దోమలు విళయతాండవం చేస్తున్నాయని, వర్షం వస్తే చాలు కొన్నికాలనీలో నడవలేని దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు విన్నవించిన స్పందనలేకుండా పోయిందన్నారు. ఉన్నతాధికారులు సమస్యలపై దృష్టిసారించి డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ముమ్మరంగా ప్రచారం

కోస్గి: ఆయాగ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. రేవంత్ రెడ్డిని గెలిపించాలని పట్టణంలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేసి, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కార్డులను పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక..

నర్వ: మండలంలోని బుధవారం ఆయాగ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారిని మాజీ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు పాథర్చేడ్ గ్రామనికి చెందిన మాజీ ఎంపీటీసీ రాణిబాల్‌రాజు, మరి కొంతమంది కార్యకర్తలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

ఇంటింటికీ బీఆర్ఎస్..

మాగనూర్/ఊట్కూర్: నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నా రు. ఈ మేరకు.. వారు మాట్లాడారు.. మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అలాగే ఊట్కూరులో బుధవారం ఆయాగ్రామాల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు చాణిక్య రెడ్డి ఇంటింటి తిరిగి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

పర్ణికారెడ్డిని గెలిపించాలి

దామరగిద్ద/మరికల్: చిట్టెం పర్ణికారెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్‌నాయకులు బుధవారం మండలంలోని ఆయాగ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఖాజా, రఘు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే మరికల్‌లోని ఆయాగ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు నరహరి, దండుశ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. జయసింహారెడ్డి, వీరన్న, రామకృష్ణ, హరీష్, మొగులప్ప పాల్గొన్నారు.

బీజేపీతోనే సంక్షేమం

మరికల్: బీజేపీతోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బీజేపీ అభ్యర్థి రతంగ పాండురెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి తిరిగి ప్రచారం చేసి మాట్లాడారు.. బీజేపీ అధికారంలోకివస్తేప్రజలవద్దకుపాలన తీసుకోస్తామన్నారు.

పశుగ్రాసం.. పరేషాన్

- వరికోతల్లో పెరిగిన యంత్రాల వినియోగం
- గడ్డి ముక్కలవడంతో నిల్వచేసేందుకు ఇబ్బంది
- గడ్డిదొరక పాడి రైతుల అవస్థలు



హార్వేస్టర్ ద్వారా ముక్కలు ముక్కలుగా కిందకు పడుతున్న వరి గడ్డి



యంత్రాలతో కోయడంతో ముక్కలైన వరిగడ్డి

మద్దూరు: వరికోత యంత్రాలు అందుబాటులోకి వచ్చాక పశువులకు గడ్డి దొరకని పరిస్థితి నెలకొంది. మండలంలోని యాసంగిలో వరిసాగు విస్తీర్ణం పెరిగినా వరిగడ్డి దొరకడం లేదు. కారణం కోతలకు యంత్రాలు ఉపయోగించడమే గడ్డి ముక్కలుగా రావడంతో కట్టలు కట్టడానికి వీలుగా లేక రైతులు నిల్వ చేయలేకపోతున్నారు. కూలీల కొరతతో వరి కోతలకు యంత్రాల వినియోగం కూడా పెరిగిపోయింది. బోరుమోటార్ల, చెరువుల కింద వరిని సాగుచేసిన రైతులు యంత్రాలతో వరికోతలు చేపట్టడంతో నష్టం తగ్గి పంటపూర్తిస్థాయిలో చేతికందుతుందని రైతులు భావిస్తున్నారు. కానీ పశువులకు మాత్రం గడ్డిదొరకడం లేదు. కూలీలతో వరికోతలు చేపడితే గడ్డి ఇబ్బడి ముబ్బడిగా ఉండేది. నిల్వ చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుంది. పశుగ్రాసం కొరతతో తప్పని పరిస్థితుల్లో ఆ గడ్డిని ఆయకట్టు రైతులే ఆ నిల్వ ఉంచుకునేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో నీటి వనరులు లేని ఆయకట్టు ఇతర రైతులు గ్రాసంకోసం అవస్థలు పడుతున్నారు.

గడ్డి ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే..

యంత్రాలతో కోసిన తర్వాత కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఏడాదిపాటు గడ్డి నిల్వ ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గడ్డి మేటు వేసే సమయంలో పై కప్పు ఏటవాలుగా ఉండేలా చేసుకొని, పైన టార్పాలిన్ లేదా ప్లాస్టిక్ కవర్లు వంటివి కప్పడంతో వర్షాకాలం నీరు వెళ్లకుండా ఉండడంతోపాటు ఎక్కువ రోజులు గడ్డి నిల్వ ఉంటుందని సూచిస్తున్నారు.

గడ్డి దొరకడం లేదు..



యంత్రాలతో వరికోతలు చేపట్టడంతో పశువులకు గడ్డి దొరకడం కష్టంగా మారింది. గతంలో కూలీలతో వరికోతలు చేపట్టడంతో గడ్డి ఇబ్బడి ముబ్బడిగా లభించేది. కూలీలతో కోతకోసిన పొలాల నుంచి గడ్డి పూర్తిగా రావడంతో నిల్వచేసేందుకు వీలుగా ఉండేది. యంత్రాలతో కోసిన వరిగడ్డి చిన్నచిన్న ముక్కలుగా రావడం, నలిగిపోతుండటంతో నిల్వకు పనికిరాకుండా పోతుంది.

– అంజయ్యగౌడ్, పాడిరైతు, కొమ్మూరు

సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తాం



దాసర్‌దొడ్డిపల్లిలో జలంధర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



అమీన్‌పూర్ ప్రచారం చేస్తున్న పద్మజారెడ్డి

మక్తల్: బీజేపీతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆ పార్టీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. తనని ఎమ్మెల్యే గెలిపించాలని మండలంలోని దాసర్‌దొడ్డి, ఖానాపూర్, మంతన్‌గోడ్, కర్ని గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. కర్ని గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన 50 మంది జలంధర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయన సతీమణి పద్మజారెడ్డి మక్తల్ పట్టణంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కొండయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిలారెడ్డి, కర్ని స్వామి, ఈసరి నాగప్ప, కౌన్సిలర్లు కౌసల్య, అర్చన, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, రంగప్ప, తిమ్మప్ప, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మక్తల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి, వర్కూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కనకరాజ్, అశోక్‌గౌడ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జలంధర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో బీజేపీ తరఫున మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, అయ్యన్న, బొజ్జన్న, హన్మంతురెడ్డి, నరేందర్‌రెడ్డి, పరశురాంరెడ్డి, అయ్యలప్పయాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని మురహర్‌దొడ్డి, ముడుమాల్, ఖాన్‌దొడ్డి గ్రామాల్లో బుధవారం బీజేపీ అభ్యర్థి జలంధర్‌రెడ్డిని గెలిపించాలని నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సోమశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మజ్జిగ సురేష్, ఎంపీటీసీ వెంకటేష్, నల్లె నర్సప్ప, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆత్మకూర్: మక్తల్ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, కౌన్సిలర్లు మహేశ్వరి, నాగలక్ష్మి పట్టణంతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, ఆనంద్, చిన్ననర్సింహ, విష్ణురెడ్డి, నాగేందర్ రెడ్డి, కొండపురం రాము తదితరులు ఉన్నారు.

అభివృద్ధి వైపే జనం



కొల్లంపల్లిలో యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: సీఎం కేసీఆర్ నేతృత్వంలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమపథకాలు...అభివృద్ధి వైపే జనం చూస్తున్నరని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బోయిన్‌పల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మూడోసారి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న నారాయణపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. మరోసారి గెలిపిస్తే నారాయణపేట మండలంలో మరో మండలాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నారాయణపేట మండలానికి సాగునీరు అందించే బాధ్యత తనదేనన్నారు. ఎన్నికలప్పుడు వచ్చి పోయే వారిని నమ్మి మోసపోవద్దని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కొల్లపంల్లి, మరికల్, బైరంకొండ, బోయిన్‌పల్లి, ఉడ్మల్ గిద్ద తదితర గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని అన్నారు. తమను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.



బోయిన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కారును గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

దామరగిద్ద: కారుగుర్తుకు ఓటేసి గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. బుధవారం దామరగిద్దలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దన్నారు. మాజీ జెడ్పీటీసీ ఉవెంకటమ్మ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ చైర్ పర్సన్ భాస్కర కుమారి, స్థానిక సర్పంచ్ ఆశమ్మ, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, మాజీ ఎంపీపీ సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్ రెడ్డి గెలిపించండి

మరికల్: మండలంలోని వివిధగ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు తిరుపతయ్య వెంకటయ్య, సోమయ్య, మైబు, రాజులయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

పప్పు దినుసుల సాగు లాభదాయకం



మహబూబ్‌నగర్ రూరల్: పప్పు దినుసుల సాగు లాభదాయకంగా ఉంటుందని జాతీయ ఆహార భద్రత పథకం టెక్నికల్ అధికారి జి.రామకృష్ణగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతన్‌పల్లిలో రైతు మొగిలయ్య సాగు చేసిన కంది పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పప్పు దినుసుల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డులేవీ ?



మాగనూర్: మండలంలోని మందిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో మూలమలుపు వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. గతంలో ఈ విషయంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ మార్గంలో ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో మాత్రమే అధికారులు ఆ పుటాకు హడావిడి చేసి చేతులు దులుపేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మక్తల్/మాగనూర్: నియోజకవర్గ ప్రజల కోసం సేవ చేస్తానని, అవకాశమివ్వాలని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం పట్టణంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అలాగే మాగనూర్‌లో.. ఆయాగ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు.ఆయా కార్యక్రమాల్లో గడ్డంపల్లి హన్మంతు, చంద్రకాంత్‌గౌడ్, ఆంజనేయయులుగౌడ్ శివరాం రెడ్డి, రవీందర్, వాకిటి శ్రీనివాసులు, ఆనంద్‌గౌడ్,

అమరచింత: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని టీపీసీసీ కల్లుగీత కార్మిక సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన బూత్ కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయూబ్‌ఖాన్, తిరుమలేష్, అరుణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, మహంకాళి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: కేసీఆర్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, ఆయనను ఫాంహౌజ్‌కు సాగనంపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, తులసీరాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో వాకిటి శ్రీహరికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పరమేష్, శ్రీను, రహ్మతుల్లా, గంగాధర్, వెంకటన్న ఉన్నారు.



30వరకు ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు

కోస్గి: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా దూరవిద్యా విధానంలో 10వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు ప్రత్యేక అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని గుండుమాల్ వికాస్ పాఠశాల అధ్యయన కేంద్ర కో ఆర్డినేటర్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 వరకు అడ్మిషన్లు పొందేందుకు గడువుగా నిర్ణయించారని, ఆసక్తి ఉన్న అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9618317850 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

17న ఉపన్యాస పోటీలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ సంఘం, గాంధీ /స్వాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో ఈనెల 17న జిల్లా కేంద్రంలో ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫోరం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర' అంశంపై నిర్వహించే పోటీల్లో రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయిలో నగదు బహుమతులు ఉంటాయన్నారు.

ఆదర్శ కళాశాలలో క్రిస్టల్ ఈవెంట్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఆదర్శ డిగ్రీ కళాశాలలో బుధవారం క్రిస్టల్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీయూ కంట్రోలర్ రాజ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాములు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రాక్నీజాయిస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

చిన్నచింతకుంట: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అప్రవా ఎనర్జీ బాలవికాస్ వరంగల్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో రూ. 11 లక్షల వ్యయంతో డైనింగ్ హాల్ నిర్మాణానికి బుధవారం ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ భూమిపూజ చేశారు. పాఠశాలల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. సంస్థ ప్రతినిధులు ఫ్రాన్సిస్‌రెడ్డి, మురళీ, కిరణ్, పాఠశాల ఎస్ఓ హేమలత తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్

కేంద్రీయ విద్యాలయంలో వర్క్‌షాప్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిజిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయలో బుదవారం రెస్యూటీం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు సమాజంపై అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యసనం, యుక్తవయస్సు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ముళ్లచెట్లు తొలగించాలి

మరికల్: మండలంలోని మాధవరం నుంచి కిష్టాపూర్ వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బీ రహదారి ఇరువైపు ముళ్లపొదలు అలుముకున్నాయి. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనలు కన్పించకపోవడంతో వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లచెట్లను తొలగించాలని ఇరువురి గ్రామస్తులు సంబధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గుంతలమయంగా మారింది. ప్రమాదభరితంగా ముళ్లచెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కొరుతున్నారు.



ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు



హారతులు ఇస్తున్న మహిళలు



హోమంలో పాల్గొన్న భక్తులు

అమరచింత: పట్టణంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజల్లో భాగంగా బుధవారం బొడ్రాళ్లను గ్రామోత్సవం పేరిట పట్టణంలోని పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. తెల్లవారుజామున హోమం చేసిన తర్వాత బొడ్రాళ్లకు ధాన్యదివాసం నిర్వహించారు. పట్టణంలోని మహిళలు తమ తమ ఇళ్ల నుంచి బియ్యం తీసుకొచ్చి బొడ్రాళ్లపై వేసి పూజలు చేశారు. సాయంత్రం బొడ్రాళ్లను పట్టణ పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు. మంగళహారతులతో మహిళలు ఉత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. బొడ్డెమ్మలతో పాటు కోలాటం వేస్తూ ఊరేగింపు చేశారు. గురువారం బొడ్రాళ్ల ప్రతిష్ఠ పూజల అనంతరం ఆడపడుచులు వడిబియ్యం వేసుకోవాలని వేదపండితులు తెలిపారు. కార్యక్రమంలో వేదపండితులు భువనచంద్ర చార్యులు, సాకేతా రామాచార్యులు, ప్రసాద్‌శర్మతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదాలో ఇద్దరిపై కేసు

అమరచింత: భూతగాదాలో ఘర్షణకు పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. పాంరెడ్డిపల్లికి చెందిన దేవర్ల బుచ్చన్న, దేవర్ల సురేష్ కుటుంబ సభ్యులు భూతగాదా విషయంలో గొడవకు పాల్పడ్డారు. ఘటన లో ఇద్దరికి గాయాలు కావడంతో ఒకరిపై ఒ కరు పోలీసులకు ఫి ర్యాదు చేశారు. ఈ వ్య వహరంపైదర్యాప్తు చేసి ఇద్దరిపైకేసు నమో దు చేశామన్నారు.